నేడు సాగునీటి సలహా మండలి సమావేశం?

ఏలూరు ప్రతినిధి:సాగునీటి సలహా మండలి సమావేశం ఈ నెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు సమాచారం. దాళ్వాకు సాగునీటి సరఫరాపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిసింది. దీంతోపాటు వ్యవసాయ సలహా మండలి సమావేశం కూడా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఖరీఫ్‌లో సాగునీటి ఎద్దడి నెలకొనడంతో దాళ్వా సాగుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, జిల్లా అధికారులు దాళ్వాకు సాగునీరందిస్తారా లేదా పరిమితులున్నాయా అనేది ఈ సమావేశం ద్వారా స్పష్టం చేయాల్సి ఉంది. ఇంతటి ప్రాధాన్యత గల ఈ సమావేశానికి సంబంధించి ఇప్పటి వరకూ అధికారిక సమాచారం సంబంధిత అధికారులు విడుదల చేయకపోవడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ సమావేశం జరుగుతుందా, జరిగితే జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, జిల్లా మంత్రులు హాజరవుతారా, ఏ నిర్ణయం తీసుకుంటారు అనేది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

భూ పంపిణీ తూతూమంత్రమే..!

జిల్లాలో 665 మందికి 693 ఎకరాల పంపిణీకి సన్నాహాలు

ప్రభుత్వ భూములు మూడు లక్షల ఎకరాలు ఉన్నట్లు లెక్కలు

జిల్లాలో రెండు లక్షల కుటుంబాలు భూమి లేని నిరుపేదలే

2003కు ముందు పంచిన భూముల్లో మూడొంతులు భూస్వాముల చేతుల్లోకే

ప్రభుత్వ భూములన్నీ సేకరించి పేదలకు పంపిణీ చేస్తేనే న్యాయం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

భూపంపిణీ పేరుతో ప్రభుత్వం చేస్తున్న హడావుడి అంతా తూతూమంత్రమని తేలిపోయింది. జనాన్ని మభ్యపెట్టేందుకు చేస్తున్న భూపంపిణీ తప్ప.. పేదలకు న్యాయం చేసేందుకు కాదనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ నెల 17న ఏలూరు జిల్లా నూజివీడులో భూపంపిణీకి సంబంధించి పట్టాలిచ్చేందుకు సిఎం పర్యటన ఖరారైంది. దీంతో అసలు జిల్లాలో ప్రభుత్వ భూములెన్ని ఉన్నాయి. భూపంపిణీ పేరుతో ప్రభుత్వం పేదలకు ఇస్తున్నదెంత, మిగిలిన భూముల పరిస్థితి ఏమిటనే చర్చ జనాల్లో మొదలైంది. ఏలూరు జిల్లాలో 15 రకాలకు చెందిన ప్రభుత్వ భూములు మూడు లక్షల ఎకరాల వరకూ ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వ భూములన్నీ అత్యధికంగా బడాబాబులు, రాజకీయ నాయకుల కబ్జాలోనే ఉన్నాయి. నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమించుకున్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు గతంలోగాని, ప్రస్తుత ప్రభుత్వంగాని ఎటువంటి చర్యలూ తీసుకున్న దాఖలాల్లేవు. పేదలకు భూపంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వం గొప్పగా చెబుతున్నప్పటికీ అందులో ఏమాత్రం నిజాయతీ లేకుండా పోయిందనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఏలూరు జిల్లాలో ప్రభుత్వం పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన భూమి 752 ఎకరాలు. దీనిలో 665 మందికి 693 ఎకరాలు పంపిణీ చేసేందుకు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేశారు. అంటే జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఒక శాతం భూమిని కూడా పేదలకు పంపిణీ చేయడం లేదని తేటతెల్లమవుతోంది. బడాబాబుల కనుసన్నల్లో లక్షలాది ఎకరాలు ఉండగా పేదలకు పంపిణీ చేసే భూమి 700 ఎకరాలు పైచిలుకు మాత్రమే. జిల్లాలో భూమిలేని నిరుపేద కుటుంబాలు రెండు లక్షల వరకూ ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అర్హులైన పేదలందరికీ భూపంపిణీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

పాలకులు మాత్రం తూతూమంత్రంగా ఏదో కొద్దిమందికి భూపంపిణీ చేసి మమ అన్పించేందుకు సన్నాహాలు చేస్తుండటంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములన్నింటినీ స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని సిపిఎంతో సహా వామపక్షాలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి. 2003కు ముందు ఏలూరు జిల్లాలో 62 వేల ఎకరాల అసైన్డ్‌భూమి పంపిణీ జరిగినట్లు అధికారులు తేల్చారు. ఆ భూముల్లో మూడొంతుల భూమి బడాబాబుల చేతుల్లోకే చేరిపోయింది. నిరుపేదలంతా ఇంకా భూమి లేకుండానే ఉన్నారు. బడాబాబుల చేతుల్లో ఉన్న భూములన్నీ లబ్ధిదారుల పేరుమీదే ఉన్నాయి. ఆ భూములను తమకు అప్పగించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా బడాబాబులకు అనుకూలంగా చట్టాలు సైతం మార్చేసిన పరిస్థితి ఉంది. జిల్లాలోని దెందులూరు, దోసపాడు, కొవ్వలి, పోతునూరు వంటి గ్రామాల్లో 600 ఎకరాల భూములు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారు. ఆ భూములను ఎందుకు పంపిణీ చేయడం లేదో అర్థం కావడం లేదు. భూమి అనేది పేదలకు ఆస్తిగా ఉంటుంది. భూమి ఉంటే ఆర్థికంగా పేదలు పైకి ఎదిగే అవకాశం ఉంటుంది. అటువంటి భూపంపిణీ విషయంలో ప్రభుత్వాలు చేస్తున్న విన్యాసాలు కేవలం ఓట్లు కోసమనేనని స్పష్టమవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం భూపంపిణీ విషయంలో పునరాలోచన చేసి, అర్హులైన పేద కుటుంబాలకు భూపంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలి. అలాకాకుండా తూతూమంత్రంగా కొద్దిమందికి పట్టాలిచ్చి ఇదే భూపంపిణీ అంటూ హడావుడి చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి ఉండదు. పేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

కొయ్యలగూడెంలో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నేతలు

15న ప్రజారక్షణ భేరి సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - నిడమర్రు

ఈనెల 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మండలం లోని క్రొవ్విడి, భావాయిపాలెం, సిద్ధాపురం గ్రామాల్లో సిపిఎం కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ కరపత్రాలు పంచి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెలగలేటి మోహన్, లావేటి చంద్రరావు, వెంకన్న, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

నిడమర్రు మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కొయ్యలగూడెం : ప్రజారక్షణ భేరి బహిరంగసభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి శుక్లబోయిన రాంబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు పెద్దఎత్తున సభకు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రచారభేరి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మొడియం నాగమణి, నాయకులు ఎస్.శివకుమార్, చెరుకూరి మరిడియ, పి.తమ్మారావు, గోపి, మర్రి త్రిమూర్తులు, ముప్పిడి సురేష్, నాగేశ్వరరావు, దుర్గారావు పాల్గొన్నారు.

ఏలూరు టౌన్:సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 15న విజయవాడలో జరిగే ప్రజారక్షణ భేరి భారీ ప్రదర్శన, బహిరంగ సభలో చేతి వృత్తిదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎపి చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు, జిల్లా కో కన్వీనర్ ఆగొల్లు వెంకటకృష్ణారావులు సోమవారం పిలుపునిచ్చారు. ఉదయం పది గంటలకు విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డు ఫుడ్ జంక్షన్ నుండి అజిత్ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియం వరకూ ప్రదర్శన, అనంతరం 11 గంటలకు బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గపూర్, ఎస్.పుణ్యవతి సీనియర్ నాయకులు పి.మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.రమాదేవి, సిహెచ్.బాబూరావు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సిబ్బందికి సలహాలు, సూచనలిస్తున్న డిఐజి

విధుల్లో అలసత్వం వహించొద్దు

ఏలూరు రేంజ్ డిఐజి జివిజి.అశోక్‌కుమార్

ప్రజాశక్తి - ఏలూరు

పోలీసులు విధినిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం వహిస్తే బాధితులకు తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందని ఏలూరు రేంజ్ డిఐజి జివిజి అశోక్‌కుమార్ అన్నారు. ఏలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ట్రాఫిక్ నిర్వహణకు తీసుకోవాల్సి చర్యలు గురించి డిఐజి కార్యాలయం వద్ద పలు సూచనలు, సలహాలను, ఆదేశాలిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న సిబ్బంది వాహనాల రాకపోకల్లో వేగ నియంత్రణకు జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రజలకు వేగం వల్ల కలిగే అపాయాలపై అవగాహన కల్పించాలన్నారు. ఏలూరు ట్రాఫిక్ సిగ్నల్స్ కలిగిన ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వాహనదారులకు ఇబ్బంది కలగకుండా సురక్షితంగా వారి గమ్యస్థానాలు చేరేలా చూడాల్సిన బాధ్యత ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిదేనన్నారు. ప్రాముఖ్యత కలిగిన వ్యక్తులు రాకపోకల సమయంలో అన్ని వైపులా ట్రాఫిక్‌ని నిలిపివేయడం వల్ల ప్రజలు ఇబ్బంది పడతారని, అలాంటి సమయంలో దారిని మాత్రం క్లియర్ చేయాల్సిన బాధ్యత పోలీసువారిదేనన్నారు. ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. ఏలూరు పట్టణంలో విద్యాసంస్థలు ఎక్కువగా ఉండటం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, కాలేజీలు, స్కూళ్లు విడిచిపెట్టిన సమయాల్లో ఎక్కడైతే రద్దీ ఉంటుందో అక్కడ ఎక్కువ మంది సిబ్బందిని ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, రహదారి ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించకుండా నిరోధించాలని, టౌన్ ప్రాంతాల్లో అధిక వేగం, అధిక శబ్దాలను ఉపయోగించే సైలెన్సను గుర్తించి అలాంటి వాహనదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. రోడ్డుపై వాహనాలను అడ్డంగా పెట్టకుండగా చూడాలని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిఎస్‌పి ఇ.శ్రీనివాసులు, ట్రాఫిక్ సిఐ వరప్రసాద్, ఎస్ఐ శ్రీధర్, నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సుకు తప్పిన ప్రమాదం

గోదావరి వంతెనపై అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీ కొట్టి నిలిచిన జంగారెడ్డిగూడెం డిపో బస్సు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం ఆర్‌టిసి డిపోనకు చెందిన బస్సుకు సోమవారం పెనుప్రమాదం తప్పింది. వివరాలిలా ఉన్నాయి. జంగారెడ్డిగూడెం నుంచి రాజమండ్రికి ప్రయాణికులతో బస్సు బయలుదేరింది. కొవ్వూరు దాటి గోదావరి బ్రిడ్జిపైకి వెళ్లగానే బస్సు అదుపుతప్పి ఎడమవైపు రెయిలింగ్‌పైకి దూసుకెళ్లి అగింది. ఈ ఘటనతో ప్రయాణికులంతా ఒక్కసారిగా అరుపులు, కేకలతో భయాందోళనకు గురయ్యారు. అయితే బస్సు రెయిలింగ్‌పై నిలిచిపోవడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటయపడ్డారు. బస్సు రెయిలింగ్‌ను ఢీకొట్టి ఆగకుంటే పెను ప్రమాదమే జరిగేదని ప్రయాణికులు వాపోయారు. దీనిపై జంగారెడ్డిగూడెం డిపో మేనేజర్ గంగాధర్‌ను వివరణ కోరగా బస్సు రెయింగ్‌ను ఢీకొని ఆగిపోయిందన్నారు. అయితే ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదమూ జరగలేదని, బస్సు ప్రమాదానికి గురికావడానికి గల కారణాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ప్రయాణికులను వెంటనే మరో బస్సులో రాజమండ్రికి తరలించామని తెలిపారు.

చంద్రమోహన్ మృతి తీరనిలోటు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ప్రముఖ సినీ నటులు చంద్రమోహన్ మృతి తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తీరనిలోటని ప్రజానాట్యమండలి కళాకారుడు పి.ఆదిశేషు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. రంగులరాట్నం సినిమాతో ప్రారంభమైన ఆయన సినీ జీవితం అనేకమంది కళాకారులతో పరిచయం ఏర్పడి 932 సినిమాల్లో విభిన్న పాత్రలు పోషించారని కొనియారు. సిరిసిరిమువ్వలు, సుఖదుఃఖాలు, పదహారేళ్ల వయసు, జీవన తరంగాలు తదితర చిత్రాలు ఆయనకు మంచి గుర్తింపు తెచ్చాయన్నారు.

దీపాల వెలుగుల్లో ప్రజా రక్షణ భేరి

ఏలూరు నగరంలోని కొత్తపేట ఎకెజి సెంటర్‌లో ఐద్వా ఆధ్వర్యాన దీపాలతో అలంకరించిన ప్రజారక్షణ భేరి అక్షరమాలిక. జిల్లా కన్వీనర్ హైమావతి ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

అద్దె భవనాల్లో సచివాలయాలు

కోపల్లెలో చెట్టు కింద సచివాలయ సిబ్బంది విధులు

మౌలిక సదుపాయాల్లేక సిబ్బంది అవస్థలు

ప్రజాశక్తి - కాళ్ల

ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యమంటూ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినా క్షేత్ర స్థాయిలో అటు ప్రజలకు, ఇటు ఉద్యోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. సచివాలయాల నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం కనిపిస్తోందని పలువురు విమర్శిస్తున్నారు. దీంతో సిబ్బంది అవస్థలు పడుతున్నారు.

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 895 గ్రామ పంచాయతీలకు 1165 గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశారు. ప్రతి సచివాలయంలోనూ 11 మంది ఉద్యోగుల చొప్పున 10,505 మంది పనిచేస్తున్నారు. వీరికి అదనంగా 20,149 మంది వాలంటీర్లు ఉన్నారు. అయితే ఇంత మంది సిబ్బంది పనిచేస్తున్నా చాలాచోట్ల సచివాలయాలకు సొంత భవనాలు లేవు. కొన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఇరుకైన భవనాలు, ఫర్నీచర్ కొరత, మహిళా ఉద్యోగులకు కనీసం వాష్ రూమ్‌లు కూడా లేకపోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మండలంలో గ్రామ సచివాలయాలు

మండలంలో 21 సచివాలయాలు ఉన్నాయి. వాటిలో 14 గ్రామ సచివాలయాల భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో ఏడు వివిధ దశల్లో ఉన్నాయి. బొండాడ, దొడ్డనపూడి-1, 2 గ్రామ సచివాలయాలు, ఎల్ఎన్.పురం, కోలనపల్లి, కాళ్ల-1, 2 గ్రామ సచివాలయాలు, కోపల్లె, ఏలూరుపాడు, జక్కరం, జువ్వలపాలెం గ్రామ సచివాలయాలు పూర్తయ్యాయి. ప్రాతాళ్లమెరక, మాలవానితిప్ప, బొండాడపేట గ్రామ సచివాలయాల భవన నిర్మాణాలు మాత్రమే పూర్తయి ప్రారంభోత్సవాలు జరిగాయి.

కాళ్లలోని రెండు సచివాలయాలు అద్దె భవనాల్లోనే..

కాళ్లలోని రెండు సచివాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఒక్కో సచివాలయానికి నెలకు ఎనిమిది వేల రూపాయల అద్దె చెల్లిస్తున్నారు. కాళ్ల 1, 2 సచివాలయాలు, దొడ్డనపూడి గ్రామ సచివాలయం-2 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. నెలకు 4 వేల రూపాయల చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. బిల్లులు రాకపోవడంతో సుమారు ఎనిమిది నెలల నుంచి అద్దె చెల్లించని పరిస్థితి నెలకొంది. పంచాయతీ నిధులు అద్దె చెల్లింపులకు వినియోగించడం పట్ల ప్రభుత్వం, అధికారుల తీరుపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అరకొర వసతులు..

అద్దె భవనాల్లో, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న గ్రామ సచివాలయాల్లో సరైన మౌలిక వసతులు లేవు. దీంతో అరకొర వసతులతో సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల ఇరుకు గదులు కావడంతో సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. కాళ్లలో పంచాయతీ భవనం లేకపోవడంతో సచివాలయంలోనే సర్పంచికి ఒక గదిని కేటాయించారు. అక్కడే పంచాయతీ కార్యదర్శి, విఆర్ఒ కూడా విధులు నిర్వహిస్తున్నారు. మూడు గదుల్లోనే ఉద్యోగులంతా సర్దుబాటు చేసుకుంటున్నారు. కాళ్లలో రెండో గ్రామ సచివాలయం పూర్తి కాకపోవడంతో అద్దె భవనంలోనే సేవలు సాగుతున్నాయి. దొడ్డనపూడి-2 గ్రామ సచివాలయం నిర్మాణ పనులు పూర్తి కాలేదు. దీంతో అద్దె భవనంలో సచివాలయ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

కోపల్లెలో చెట్టు కింద విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది

కోపల్లెలో చెట్టు కిందే విధులు..

కోపల్లె సచివాలయ భవన నిర్మాణం పూర్తి కాకపోవడంతో బైర్రాజు భవనంలో ఒక గదిలో సచివాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల సరిపోకపోవడంతో చెట్టు కింద విధులు నిర్వహించాల్సి పరిస్థితి నెలకొంది.

డిసెంబర్‌లోగా భవనాలు పూర్తి చేస్తాం

రమేష్ బాబు, పంచాయతీరాజ్ ఎఇ, కాళ్ల

మండలంలోని 21 గ్రామ సచివాలయాలకు 14 పూర్తయ్యాయి. ఏడు గ్రామ సచివాలయాలు వివిధ దశల్లో ఉన్నాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నిర్మాణాలు అవి పూర్తికాలేదు. ఈ ఏడింటిలో ఆరు గ్రామ సచివాలయాలు 90 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు త్వరలో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

నేడు నెహ్రూ జయంత్యుత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

హిందూ యువజన సంఘం, నెహ్రూ యువ కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఈనెల 14న స్థానిక వైఎంహెచ్ఎ హాలులో వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వైఎంహెచ్ఎ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కెవి.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం పది గంటలకు విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు, మధ్యాహ్నం మూడు గంటలకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, సాయంత్రం 6.30 గంటలకు ఆలపాటి అనసూయమ్మ లలిత కళానిలయం విద్యార్థులతో నాట్యాచార్య గండికోట రాజేష్ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన, తదుపరి గ్రూప్-1 పరీక్షలో రాష్ట్రంలో మొదటి పది మందిలో నిలిచి, డిప్యూటీ కలెక్టర్‌గా నియమితులైన ఏలూరుకు చెందిన కానాల సంగీత్ మాధుర్‌కు సత్కారం ఉంటుందన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎఎస్ఐ పద్మావతి

బాలికలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ముదినేపల్లి

సమాజంలో రకరకాల మనుషులుంటారని, బాలికలు, యువతులు అప్రమత్తంగా ఉండాలని ఎఎస్ఐ పద్మావతి సూచించారు. ముదినేపల్లి బాలికల వసతి గృహంలో సోమవారం రాత్రి 'గుడ్ టచ్ బ్యాడ్ టచ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బాలికలకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు పాల్గొన్నారు.

బాధితురాలికి నగదు అందజేస్తున్న దాతలు

అగ్ని ప్రమాద బాధితురాలికి సాయం

ప్రజాశక్తి - ముదినేపల్లి

అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబానికి సోమవారం దాతలు సాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే ముదినేపల్లి పంచాయతీ శివారు అన్నవరంకు చెందిన ఈడే నాంచారమ్మకు చెందిన తాటాకు ఇల్లు ఆదివారం విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగా కాలి బూడిదయ్యింది. ఈఘటనలో ఇంటిలోని వస్తువులు అన్నీ అగ్నికి ఆహుతైయ్యాయి. బాధితులు కట్టుబట్టలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న ముదినేపల్లి రెడ్‌క్రాస్ సభ్యులు, విజయలక్ష్మీ ట్రాన్స్‌పోర్టు యాజమాన్యం బాధితురాలు నాంచారమ్మను పరామర్శించి రూ.5 వేలు నగదు, వంట సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో వై.ఆకీనీడు, వెలివెల గోపీనాథ్, అల్లాడి సతీష్, దూలం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - భీమడోలు

గుండుగొలను శాఖ గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలని గ్రంథ పాలకురాలు గారపాటి నాగమణి, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నల్ల శంకర్ కోరారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో వారి ఆధ్వర్యంలో గ్రంథాలయ సేవల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు, ప్రచారం కోసం పురవీధుల్లో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథ పాలకులు మాట్లాడుతూ తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత నూతనంగా చేరిన గ్రంథాలయ సభ్యులతో కలిపి ప్రస్తుతం గ్రంథాలయ సభ్యుల సంఖ్య 1,120కి చేరిందన్నారు. గ్రంథాలయంలో 15 వేల వరకు వివిధ రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు హాజరయ్యేందుకు అవసరమైన స్టడీ మెటీరియల్‌తో పాటు విద్యార్థులకు అవసరమైన వివిధ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. దాతల సహకారంతో గ్రంథాలయానికి కొన్ని పుస్తకాలు అదనంగా వచ్చాయన్నారు. నిరుద్యోగ యువతకు అవసరమైన కంప్యూటర్ పరిజ్ఞానం అందించేందుకు తగు ఏర్పాట్లు జరుగుతున్నట్టు వివరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వివిధ కార్యక్రమాలను సజావుగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రంథాలయం గ్రామ మధ్యలో ఉండటం, విశాలమైన స్థలము ఉన్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన స్టేజి నిర్మాణంతో పాటు ఆవరణం క్రీడా మైదానంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు వివరించారు.

నేటి నుంచి వారోత్సవాలు

భీమడోలులో ర్యాలీ నిర్వహిస్తున్న గ్రంథ పాలకురాలు గారపాటి నాగమణి

మండవల్లి : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, సమాజ అభివృద్ధిలో వాటి వంతు కృషి చేస్తాయని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రొఫెసర్ సుధా బత్తుల విజయ్ కుమార్ తెలిపారు. ఈనెల 14 నుంచి ప్రారంభం కానున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఇండియన్ బ్యాంకు వద్ద ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల విశిష్టతను ప్రజలకు తెలియజేయడం కోసమే ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా నవంబర్ 14 నుంచి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. గ్రంథాలయాలలో లభించే దినవార పక్ష మాస పత్రికలను చదవడం ద్వారా ప్రపంచంలో జరిగే విషయాలను గ్రహించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధపడే పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేస్తే విద్యలో మరింత రాణించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్.భాస్కరరావు, టి.అప్పారావు, కలిదిండి సుబ్బరాజు, పొన్నూరు రామచంద్రరావు, దివాకర్ పాల్గొన్నారు.

బాలోత్సవాన్ని జయప్రదం చేయాలి

జంగారెడ్డిగూడెం: రెండు నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులు డిసెంబరు 30వ తేదీ నిర్వహించే బాలోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం కమిటీ సభ్యులు డాక్టర్ కె.వజ్రకిరణ్, ఐనాల వెంకటరమణమూర్తి, తాడిసెట్టి వెంకన్న బాబులు తెలిపారు. జంగారెడ్డిగూడెం బాలోత్సవం సన్నాహక సమావేశం నవంబర్ 18వ తేదీ సాయంత్రం నాలుగున్నర గంటలకు జీవి మాల్ పక్క వీధి డాక్టర్ వజ్ర కిరణ్ నివాసం వద్ద జరుగుతుందని తెలిపారు. ఈ సన్నాహక సమావేశానికి ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి, మానవత జిల్లా పూర్వ అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు, కమిటీ నిర్వాహక కార్యదర్శి గుడిపాటి నరసింహారావు అతిథులుగా హాజరవుతారని తెలిపారు.

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 51/2023

Between:
వాది: తల్లిబోయిన నాగేశ్వరరావు
AND
ప్రతివాది: నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత

ప్రతివాది: నేరెళ్ళ రుక్మిణి సుజాత, W/o. నేరెళ్ళ వెంకట రామమోహనరావు, R/o. D.No. 17-74/3, చిలుకూరివారి వీధి, ఆకివీడు, ఆకివీడు మండలం.

వాది తరపు దాఖలు చేసిన పత్రికా ప్రకటన U/O 5 రూల్ 20 CPC ప్రకారం

పై నెంబరు దావాలో ప్రతివాదికి కోర్టు వారి ద్వారా పలుమార్లు సమన్లు పంపినా తీసుకోనందున పత్రికా ప్రకటన ద్వారా సబ్‌స్టిట్యూట్ సర్వీసు నిమిత్తం కోర్టు వారి ఉత్తర్వులు జారీ చేసినారు. కావున మీరు **ది. 8-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా నందు సమాధానం తెలుపవలెను. లేనియెడల మీపై పరోక్షముగా తీర్మానం చేయుదురు అని యిందుమూలముగా తెలియజేయడమైనది.

అడబాల శ్రీనివాసరావు
భీమవరం — అడ్వకేటు, భీమవరం
13-11-2023 — సెల్: 9441169939

నేరాలు - ఘోరాలు

నాటుసారా విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - చింతలపూడి

నామవరం గ్రామం శివారు పట్టాయిగూడెంలో నాటుసారా కేంద్రంపై దాడి చేసి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సిఐ ప్రసాద్ కుమార్ తెలిపారు. సోమవారం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డిఎస్‌పి రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో సిఐ ప్రసాద్ కుమార్‌కి రాబడిన సమాచారం మేరకు ఇన్స్పెక్టర్, వారి సిబ్బందితో కలిసి 20 లీటర్ల నాటు సారా, 900 లీటర్ల బెల్లం ఊట, సారా తయారీకి ఉపయోగించే సామాన్లను స్వాధీనం చేసుకున్నారు. అతనిపై చింతలపూడి ఎస్ఇబి పోలీస్ స్టేషన్‌లో చర్యలు తీసుకోవడానికి అప్పగించినట్లు సిఐ ప్రసాద్ కుమార్ తెలియజేశారు.

స్వాధీనం చేసుకున్న సామగ్రి

బైక్‌ను ఢీ కొన్నలారీ
వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - ఏలూరు

కొయ్యలగూడెంలో ఆదివారం రాత్రి ద్విచక్రవాహనాన్ని ఓ లారీ ఢీ కొట్టింది. అనంతరం సుమారు 20 కిమీ వరకు బైక్‌ను ఈడ్చుకెళ్లింది. ఈ ప్రమాదంలో లారీ కింద ఇరుక్కున్న బైక్ తుక్కుతుక్కుగా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంతమంది తమ ద్విచక్ర వాహనాలను కొయ్యలగూడెం జాతీయ రహదారి పక్కన ఓ హోటల్ దగ్గర నిలిపారు. ఆ సమయంలో అటువైపు వేగంగా వచ్చిన లారీ.. ద్విచక్ర వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఓ వాహన దారుడికి స్వల్ప గాయాలయ్యాయి. కొయ్యలగూడెం పోలీసులు ఇచ్చిన సమాచారంతో తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి పోలీసులు అప్రమత్తమయ్యారు. కొయ్యలగూడెం నుంచి దాదాపు 20 కిమీ దూరంలోని దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్ద పోలీసులు లారీని అడ్డగించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మందుగుండు సామగ్రి విక్రేతపై కేసు
రూ.15,327 విలువ చేసే సామగ్రి స్వాధీనం

ప్రజాశక్తి - టి.నరసాపురం

ఎటువంటి అనుమతులు లేకుండా దీపావళి మందుగుండు సామగ్రి విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.సురేంద్ర కుమార్ సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బొర్రంపాలెం గ్రామానికి చెందిన మాటూరి ధర్మసురేష్ మల్లుకుంట గ్రామంలో అనుమతులు లేకుండా దీపావళి మందుగుండు సామగ్రి విక్రయిస్తున్నారనే సమాచారంతో తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడుల్లో రూ.15,327 విలువ చేసే మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

కుమారుడు అదృశ్యం : తల్లి ఫిర్యాదు

ప్రజాశక్తి - ముసునూరు

ఓ కన్న తల్లి నా కుమారుడు కనిపంచడం లేదంటూ ముసునూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి తమ ఆవేదనను వెళ్లిబుచ్చుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గుడిపాడుకు చెందిన నక్కన బోయిన ఐతంరాజు, లక్ష్మిల కుమారుడు రామకృష్ణ గత నెలలో తల్లిదండ్రుల పేర్ల వున్న ఇంటి దస్తావేజులు అతని పేరున మార్చుకుని, ఏలూరులోని ప్రయివేటు బ్యాంక్‌లో రూ.4 లక్షలు వడ్డీకి తెచ్చాడన్నారు. ఆ డబ్బు ఏం చేశాడో తెలియదన్నారు. తమ భార్య, పిల్లలను పుట్టింటికి పంపించి, ఇప్పటికే నెల గడుస్తున్నా నేటి వరకు రాకపోవడంతో గత కొన్ని రోజులు మా బంధువుల ఇంటివద్ద వెతికారన్నారు. దీంతో ముసునూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ ఎం.కుటుంబరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన ఎస్ఐ

భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి
ఎస్ఐ పవన్ కుమార్

ప్రజాశక్తి - పోలవరం

కార్తీకమాసం మొదలైన సందర్భంగా గోదావరి నది తీరాన స్నానాలు ఆచరించే భక్తులు, ప్రజలు అధికారులు ఏర్పాటు చేసిన స్నాన ఘాట్ల వద్ద స్నానాలు ఆచరించాలని పోల వరం ఎస్ఐ పవన్ కుమార్ సూచించారు. కార్తీకమాసం సందర్భంగా మండలంలోని పట్టిసీమ రేవు, గోదావరి నది తీరాన ప్రమాదకరంగా ఉన్న రేవులు వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి నది తీరాన స్నాన మాచరించే భక్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు ఏర్పాటు చేసిన రేవుల వద్దే స్నానం ఆచరించాలని, ప్రమాదకరంగా ఉన్న అనధికార రేవుల వద్ద స్నానాలు చేసేందుకు దిగవద్దని సూచించారు. పట్టిసీమ శివ క్షేత్రానికి వెళ్లే భక్తులు నది దాటే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తులు నది దాటే సమయంలో ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఫెర్రీ కాంట్రాక్టర్ రాంబాబుకు సూచించారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల నిబంధనలు సడలించాలి

ప్రజాశక్తి - పోలవరం

ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో నిబంధనలను సడలించాలని ఎపిడబ్ల్యూజెఎఫ్ అడహాక్ కమిటీ సభ్యులు కెఎస్.శంకర్రావు డిమాండ్ చేశారు. సోమవారం పోలవరం ప్రెస్‌క్లబ్ ఆవరణలో నియోజకవర్గ కార్యదర్శి పూనెం చిన్నబుచ్చన్న దొర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం షరతులు, నిబంధనలతో జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల విషయంలో నిబంధనలు తొలగించాలని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎపిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా మహాసభలు డిసెంబర్ మూడో తేదీన ఏలూరులో నిర్వహించనున్నట్లు తెలిపారు. జాబీర్ పాల్ హజార్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ సామాన్యులకు అందుతున్నాయి గాని జర్నలిస్టులకు అందడం లేదని అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్, ఇళ్ల స్థలాల కేటాయింపు, ఇతర సమస్యలపై ఇప్పటి వరకు పరిష్కరించలేదని, ఈ విషయంపై ఎపిడబ్ల్యూజెఎఫ్ ముఖ్యమంత్రితో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి జర్నలిస్ట్ సోదరులందరూ విధిగా తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యూజెఎఫ్ అడహాక్ కమిటీ సభ్యులు కె.సోమశేఖర్, ఎన్.గోపాలకృష్ణ, బాల సౌరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సొబ్బన రాజశేఖర్, పూనెం బుచ్చిబాబు పాల్గొన్నారు.

మోడీపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఎన్నికల్లో బిజెపి విజయం కోసం ప్రధాని మోడీ మందకృష్ణని పక్కనపెట్టుకుని ఎస్‌సి వర్గీకరణ సపోర్టు చేస్తున్నట్లు మాట్లాడటం సబబు కాదని, మోడీపై ఎన్నికల కమీషన్ చర్యలు తీసుకోవాలని మాలల చైతన్య మహాసేన జాతీయ అధ్యక్షులు తోకల రాజేష్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐక్యమత్యంగా ఉన్న దళితులను ఎ.బి.సి.డి వర్గీకరణ పేరుతో 20 సంవత్సరాల నుంచి కాలయాపన చేస్తున్నారన్నారు. ఎస్‌సి విభజన పేరిట మాదిగ సోదరులు ఎంత నష్టపోతున్నారో గ్రహించాలన్నారు. మాల, మాదిగలు కలసి ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఇప్పటికే విశాఖ స్టీల్ ప్లాంటు, రైల్వే ప్రయివేటీకరణ చేయటానికి కేంద్రం సిద్ధపడుతుందన్నారు. అదే జరిగితే భవిష్యత్తులో మన పిల్లలు రిజర్వేషన్ లేక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందన్నారు. మాల, మాదిగ సోదరులు కలిసి మనహక్కుల కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు.

డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

పోనంగిలోని డంపింగ్ యార్డ్ ద్వారా వెలువడుతున్న వాయు కాలుష్యం పరిసర ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంటే ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ఏలూరు ఎంఎల్ఎ ఆళ్ల నాని చేతగాని తనంతో సమస్యను పరిష్కరించలేకపోయారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బండేటి చంటి ఆరోపించారు. ప్రమాదకరంగా మారిన డంపింగ్ యార్డును తక్షణమే తరలించకపోతే ప్రజా ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇటీవల టిడిపి నాయకుల పాదయాత్ర సందర్భంగా ఒక చిన్నారి ఈ విషయాన్ని బండేటి చంటి దృష్టికి తీసుకురాగా దీనిపై ప్రత్యేకంగా సర్వే చేయించిన ఆయన వాస్తవాలను తెలుసుకుని, డంపింగ్ యార్డ్ ఇక్కడే ఉంటే పోనంగితోపాటు చుట్టుపక్కల ఉన్న కాలనీల ప్రజలు కూడా వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని గుర్తించారు. దీంతో సోమవారం మధ్యాహ్నం పోనంగికి చెందిన పెద్దలతో ప్రత్యేక సమావేశాన్ని బండేటి చంటి నిర్వహించారు. వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఏ విషయమైనా తనకు ప్రయోజనం లేకపోతే పట్టించుకోని ప్రజాప్రతినిధి ఈ విషయాన్ని కూడా తేలిగ్గా తీసుకోవడం ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని చంటి మండిపడ్డారు. ఒకపక్క ప్రజారోగ్యం ప్రమాదంలో పడితే ప్రజాప్రతినిధికి చీమకుట్టినట్లైనా లేకపోవడం ఆయనకు ప్రజల పట్ల ఉన్న ప్రేమను తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఎంఎల్ఎ మాట విని అటు మేయర్, ఇటు కార్పొరేషన్ అధికారులు ప్రజా సంక్షేమాన్ని విస్మరించడం బాధాకరమన్నారు. ఈ విషయంలో టిడిపి ప్రజల తరపున పోరాడుతుందని, తక్షణమే సమస్యను పరిష్కరించకపోతే ప్రజా ఉద్యమాన్ని చేపడతామని చంటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ ఇన్‌ఛార్జి గొంగడి సాంబశివరావు, మద్రపు ధనుంజయ్య, దావుద్, యేసు, పొణింగి గ్రామ పెద్దలు, వైఎస్ఆర్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

200 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి - కలిదిండి

మండలంలోని మట్టగుంటలో హెూలీ చర్చి జెఎంసి ఫౌండేషన్ జాన్ మంగాచార్యులు ఆర్థిక సాయంతో ఉచిత కంటి వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఏలూరు విజయ విజనరీ సెంటర్ వైద్యులు కంటి, కంటినరం పరీక్షలు చేశారు. కంటి సమస్యలతో బాధపడుతున్న సుమారు 200 మందికి పరీక్షలు చేసి, 150 మందికి కళ్లజోళ్లు, మందులు పంపిణీ చేశారు. గ్రామాల్లో జెఎంసి ఫౌండేషన్ జాన్ మంగాచార్యులు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర టిడిపి బిసి సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. మాజీ సర్పంచి ఎ.కృష్ణ మూర్తి, తిరుమాని నాగరాజు, బళ్లరాజు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల నివారణకు వేగ నిరోధకాల ఏర్పాటు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

జాతీయ రహదారిపై రోడ్ ప్రమాదాల నివారణకై సోమవారం వాహక నిరోధకాలు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ వి.చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని దర్భగూడెం, లక్ష్మీపురం గ్రామాల మధ్యనున్న జాతీయ రహదారిపై నిత్యం ఏదోక ప్రదేశంలో ప్రమాదాలు జరుగుతుండటంతో దర్భగూడెం సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు అధ్వర్యంలో ఈ వాహక నిరోధకాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల చౌదరి రెడ్డి, కె.శ్రీను, కంచర్ల పాండు, పోతియ్య, స్టేషన్ సిబ్బంది కిషోర్, నాయక్, అశోక్‌లు పాల్గొన్నారు.

నేడు జంగారెడ్డిగూడెంలో మహిళా సమాఖ్య ప్రథమ మహాసభ

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రథమ మహాసభ మంగళవారం జంగారెడ్డిగూడెంలోని చిట్టూరి గణేశ్వరరావు టౌన్ హాలులో జరుగుతుందని, విజయవంతం చేయాలని ఏలూరు నగర అధ్యక్ష, కార్యదర్శులు కొండేటి బేబి, అడ్డగర్ల లక్ష్మీ ఇందిర తెలిపారు. సోమవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బేబి, లక్ష్మీ ఇందిర మాట్లాడుతూ లోక్‌సభలో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని 2029 తర్వాత అమలు చేస్తామని చెప్పడం మహిళలను మోసగించడమేనని విమర్శించారు. ఈ మహాసభకు మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్మత్స దుర్గా భవాని హాజరవుతారని తెలిపారు. ఈ ఆవిష్కరణలో నగర మహిళా సమాఖ్య ఉపాధ్యక్షురాలు గొర్లి స్వాతి, నగర సహాయ కార్యదర్శి కొల్లూరు సుధారాణి, మావూరి విజయ, మన్నవ యామిని, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Hon'ble VII Addl. District Judge Cum Family Court, Eluru
O.S. No. 171/2016

Between:
Sri Gullipalli Raju ...*Plaintiff*
AND
Smt. Lankapalli Vijaya Lakshmi and 3 others ...*Defendants*

పై నంబరు దావాలో **D3** అయిన Sri Shahul Hameed Syed Baji, S/o. Ameer Syed Baji, R/o. D.No. 147-12, Pappu Towers Road, Nethaji Nagaram, B.D.Colony Gattu Down, Eluru City, Eluru Dist., **D4** అయిన Smt. Sk.Sabina Parveen, W/o. Shahul Hameed Syed Baji, R/o. D.No. 147-12, Pappu Towers Road, Nethaji Nagaram, B.D.Colony Gattu Down, Eluru City, Eluru Dist. అను వారికి నోటీసులు అమలు కొరకు **ది. 16-11-2023** వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజు పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10.30 గం॥లకు** స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల వారి పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

E.SRINIVASA BABU
ఏలూరు — Advocate, Eluru
ది.11-11-2023 — Ph: 08812-239498

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు వారి కోర్టులో
E.P. No. 79/2020 in O.S. No. 365/2009

బిట్వీన్:
M/s. శ్రీరామ్ చిట్స్ (P) Ltd., ఏలూరు బ్రాంచి ...*డిక్రీ హోల్డర్*
అండ్
K.D.A.Rama Krishna మరియు యితరులు ...*జె.డి.ఆర్స్*

యిందు పై నెంబరు ఇ.పి గ్రంథములో ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని పై కోర్టులో వేలం వేయబడును. యావన్మంది పాటలో పాల్గొనవచ్చును. వేలము **ది. 30-11-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పబ్లికేషన్ ద్వారా తెలియపర్చడమైనది.

షెడ్యూలు

West Godavari District, Eluru Mandal, Eluru Sub Registrar, Tangellamudi Village vacant site in R.S. No. 59/11 and an extent of 323-4-0 sq.yards out of full extent Ac. 4-08 cents bearing Door No. 1-114 bounded by:
EAST: 24 ft Road - 42.0 ft. **SOUTH:** Site of Polagani Gopala Krishna - 67.0 ft. **WEST:** Kadiyala Chandrayya and others site - 44.9 ft. **NORTH:** Bellamkonda Venkateswara Rao site - 67.3 ft.
Vacant site with all easementary rights.
DHR Value: Rs. 15,00,000/-
Amin Value: Rs. 50,00,000/-

(అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.N.R.GOPAL, Advocate
Eluru, Cell: 9949885456

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No. 2592 Of 2022

Between:
Union Bank of India, [A Govt. of India undertakingl [formerly]Andra Bank rep.by Manager, Credit Card Division Head Office, Koti, Sultan Bazar, Hyderabad. **...Plaintiff.**
AND
K.N.Satyanarayana, S/o Mr. Lakshmipathi Rao, Aged 61yrs, Occ: Govt. Service, FF3, Sri Datta Sai Towers, Chivatam-534216. **...Defendant**

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 2592 of 2022 on the file of Hon'ble V Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 4,10,337.84 to your credit card ending with no. -3002. You are therefore directed to appear in person or through Advocate on 12.12.23 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18,
Chikkadapalli, Hyderabad.
Cell:98496 66587

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1560/2023 in O.S. No. 51/2023

Between:
తల్లిబోయిన నాగేశ్వరరావు -*పిటీషనర్/వాది*
AND
నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత -*రెస్పాండెంటు/ప్రతివాది*

రెస్పాండెంటు/ప్రతివాది: నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత, W/o. నేరెళ్ళ వెంకట రామ్మోహనరావు, R/o. D.No. 17-74/3, చిలుకూరివారి వీధి, ఆకివీడు టౌన్, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, BJCJC.

పిటీషనరు/వాది తరపు దాఖలు చేసిన పత్రికా ప్రకటన U/O 5 రూల్ 20 CPC ప్రకారం

పై నెంబరు పిటీషనులో రెస్పాండెంటు/ప్రతివాదికి శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపినా తీసుకోనందున పత్రికా ప్రకటన ద్వారా సబ్‌స్టిట్యూట్ సర్వీసు నిమిత్తం కోర్టు వారి ఉత్తర్వులు జారీ చేసినారు. కావున మీరు **ది. 8-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై పిటీషను నందు సమాధానం తెలుపవలెను. లేనియెడల మీపై పరోక్షముగా తీర్మానం చేయుదురు అని యిందుమూలముగా తెలియజేయడమైనది.

అడబాల శ్రీనివాసరావు
భీమవరం — అడ్వకేటు, భీమవరం
13-11-2023 — సెల్: 9441169939

'టిడిపిని గెలిపించాలి'

ప్రజాశక్తి - భీమడోలు

రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం గుండుగొలను గ్రామంలో 'భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి వెళ్లారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే అమలు చేయనున్న భవిష్యత్తు ప్రణాళికలు, పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిరిబత్తిన కొండబాబు, బంటు విజయకుమార్ పాల్గొన్నారు.

చింతలపూడి : టిడిపి ద్వారానే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని టిడిపి సాధికారక సమితి జిల్లా కన్వీనర్ కొప్పెర్ల నాగరాజు అన్నారు. ప్రగఢవరం పంచాయతీలోని 170 బూత్‌లో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ఇంటికి వెళ్లి టిడిపి మహానాడులో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఆయా కుటుంబాలలోని లబ్ధిదారులను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చేకూరే పథకాల లబ్ధిని వివరించారు. వారికి ఆ బూత్ కన్వీనర్ సంతకాలతో కూడిన బాండ్ పేపర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో 170 బూత్ కన్వీనర్ తుమ్మూరి శ్రీనివాసరెడ్డి, 171 బూత్ కన్వీనర్ చక్రపు మారేశ్వరరావు, బయ్యవరపు నాగేశ్వరరావు, బిసి యువ నాయకుడు కొండ వెంకన్న, నరం సత్యనారాయణ పాల్గొన్నారు.

దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మణులకు రూ.25 అదనంగా పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని నాయిబ్రాహ్మణ జిల్లా కన్వీనర్ కొప్పెర్ల నాగరాజు తెలిపారు. మండలంలోని టిడిపి నాయిబ్రాహ్మణ సాధికార రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ప్రగఢవరం పంచాయతీలో నాయి బ్రాహ్మణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ' పథకాల గురించి, గతంలో ఫెడరేషన్ ద్వారా వచ్చిన లోన్లు, ఆదరణ పథకం కింద వచ్చినటువంటి కుర్చీలు, టిడిపి అధికారంలో ఉండగా లబ్ధి పొందిన పథకాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అందరూ టిడిపికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘం, ప్రగఢవరం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం: మండలంలోని కోట రామచంద్రపురం పంచాయతీలో ప్రజా వేదిక నిర్వహించి గ్రామస్తులతో వారు పడుతున్న ఇబ్బందులు గురించి చర్చించి, అనంతరం చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి నియోజవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టి సెల్ కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు, మొడియం సింగరాజు, కేరం వెంకటేశ్వరరావు, కోర్స వెంకటేశ్వరరావు, మడకం వెంకటేశ్వరరావు, తెల్లం కృష్ణ, పసుమర్తి భీమేశ్వరరావు, గన్నిన సూర్యచంద్ర, పూసులూరి సర్వరాయుడు, కొవ్వసి గంగాధర్, కోర్స ఆనంద్, తెల్లం నాగరాజు, తాతి వెంకటేష్, దేవరపల్లి రవి, కోర్స కిషోర్, కోర్స చందు, విప్పే చందు, కోర్స నాగేంద్ర, చోడెం ప్రసాద్, పూణేం రమణ పాల్గొన్నారు

జంగారెడ్డిగూడెం : పేదలను సంపన్న వర్గాలుగా తీర్చిదిద్దడమే టిడిపి ఎజెండా లక్ష్యమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు తెలిపారు. సోమవారం మండలంలోని శ్రీనివాసపురంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు పొల్నాటి సత్యనారాయణ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ ఇంచార్జ్ ఎలికె ప్రసాద్, బూత్ కన్వీనర్లు రాగాని శ్రీను, దంసెల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

ముసునూరు : టిడిపి అధికారంలోకి వస్తే చంద్రబాబు నాయుడు పలు పథకాలు ప్రవేశపెట్టి అందరినీ ఆదుకుంటారని ప్రచారంలో రమణక్కపేట టిడిపి గ్రామ అధ్యక్షులు రంగు ఆంజినేయులు,

బుట్టాయగూడెంలోని కార్యక్రమంలో బొరగం శ్రీనివాసులు

కన్వీనర్ రంగు వాసులు తెలిపారు. సోమవారం మండలంలోని రమణక్కపేట గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే వచ్చే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.సురేష్, నోబుల్ రాజు పాల్గొన్నారు.

జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి., ఏలూరు
కొయ్యలగూడెం శాఖ, ఏలూరు జిల్లా. ఫోన్: 08821-236250

వ్యవసాయేతర బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖాగా పెట్టి అప్పు తీసుకుని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించిననూ చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం ది. 27-11-2023 సోమవారం ఉదయం 11.00 గంటలకు బ్యాంకు ఆవరణలో బంగారు ఆభరణములు వేలం వేయబడును. వేలం వేసినా బకాయి రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్య తీసుకుని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ తెలిపిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిగా తెలియజేయుటమైనది.

వ.నెం.	ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు/ చిరునామా	బంగారు బరువు (గ్రా॥లలో
1	13952	అబ్బు సత్యనారాయణ, S/o. పెద్ద జలమయ్య మంగపేట	8.000

షరతులు: 1. వేలములో పాల్గొనువారు రూ. 5,000/- (ఐదు వేల రూపాయలు) సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి సెక్యూరిటీ డిపాజిట్ వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. వేలంలో ఆభరణములు పొందినవారు సెక్యూరిటీ డిపాజిట్ మినహా మిగిలిన సొమ్ము చెల్లించి ఆభరణములను పొందవలెను. 2. ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 3. వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 4. బంగారు వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని బంగారు రుణానికి సర్దుబాటు చేయగా మిగిలిన మొత్తాన్ని వారికి గల ఇతర రుణములకు జమచేయబడును.
ప్రకటించిన తేది.14-11-2023 — సం/- **బ్రాంచి మేనేజర్**

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఉద్యోగ అవకాశం
ఆఫీసు అసిస్టెంట్
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.
విద్యార్హత:
ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తిచేసి కంప్యూటర్‌పై అవగాహన కలిగి ఉండాలి.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
యాడ్స్ డిజైనర్:
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.
విద్యార్హత: ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తి చేసి,
తెలుగు, ఇంగ్లీషు టైపింగ్ వచ్చి పేజ్‌మేకర్/క్వార్క్ ఎక్స్‌ప్రెస్,
ఫోటోషాప్‌లలో ప్రావీణ్యం ఉన్నవారికి ప్రాధాన్యత.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును
ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో బయోడేటాను మెయిల్ చేయండి
wgpraja@gmail.com
సంప్రదించాల్సిన నెంబర్లు 94900 99177, 94900 99186

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814